జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 4 | అక్టోబర్ | 2026 • పేజీలు : 8

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి

- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్
- పుష్కరాల పనులు వేగాంతంగా జరుగుతున్నాయి
- జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్ ,అక్టోబర్ 3,(ప్రజా జ్యోతి)** భద్రాచలంలో గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజరామయ్యర్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా గోదావరి నది తీర జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం కలెక్టరేట్లోని ఐడీఓసీ లోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, అభివృద్ధి పనుల పురోగతిని శైలజ రామయ్యర్ అడిగి తెలుసుకున్నారు. భద్రాచలంలో

మిగతా 2 లో...



8 లో..

# ప్రభుత్వ స్థలంపై.. కబ్జాకు సిద్ధమయ్యారు!

• కొత్తగూడెం బూడిగడ్డలో సర్వే నంబర్ 143లోని 15 కుంటల స్థలంపై హక్కుల వివాదం • సంబంధిత స్థలంలో ఇప్పటికే వందల చెట్లతో పట్టణ ప్రకృతి వనం • రూ.70 లక్షల కమ్యూనిటీ హాల్ శిలాఫలకం • 2017లోనే డీసీసీబీకి నాటి కలెక్టర్ కేటాయింపులు • కోర్టు పత్రాలు చూపిస్తూ కొందరు సరిహద్దుల ఏర్పాటుకు ప్రయత్నం.. • అడ్డుకున్న పరిరక్షణ కమిటీ సభ్యులు, స్థానికులు • రద్దయిన ఇంటి నంబర్లు, పట్టాల ఆధారంగా హక్కుల వాదనపై ప్రశ్నలు




## ప్రభాకర్ పై దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

- ప్రాణ స్నేహితుడినే ప్రాణం తీసేందుకు యత్నించిన స్నేహితుడు
- రూ.30 లక్షల కోసం స్నేహితుడికే సుపారీ

**కొత్తగూడెం కలెక్టరేట్ ,అక్టోబర్ 3, (ప్రజాజ్యోతి)** అతి స్నేహం అసలకే మోసం వస్తుందనే అన్న మాటను ఒక స్నేహితుడు పాల్వంచ లో నిజం చేశాడు, గత కొన్ని సంవత్సరాలుగా పాల్వంచలో ప్రాణ స్నేహితులుగా ఉండే ఇరువురు మధ్య ఆర్థిక లావాదేవీలు ఏర్పడడంతో గత నెల ఏడవ తేదీన ప్రభాకర్ అనే వ్యక్తిపై తోటి ప్రాణ స్నేహితుడే హత్యకు ప్రయత్నం చేశాడు, దీంతో ప్రభాకర్ పాల్వంచ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు విచారణ ప్రారంభించారు ఈ కేసులో ప్రభాకర్ పై దాడి చేసిన నిందితులను శనివారం పాల్వంచ పోలీసులు అరెస్టు చేసి నిందితులను విలేకరుల ఎదుట హాజరపరిచి పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ వివరాలను వెల్లడించారు, వివరాల్లోకి వెళ్తే పాల్వంచలో జర్నలిస్ట్, బీజేపీ

మిగతా 2 లో...

## ఇంటర్ విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్య



**కొత్తగూడెం కలెక్టరేట్ ,అక్టోబర్ 3,(ప్రజా జ్యోతి)** పాల్వంచ మండలంలో ఒక ఇంటర్ విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం రాత్రి జరిగింది ,ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి, పాల్వంచ మండల పరిధిలోని మొండికట్ట గ్రామానికి చెందిన సాయి దుర్గ(22) అనే విద్యార్థిని ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది ,అయితే విద్యార్థిని సాయి దుర్గ ప్రేమ విషయం ఇంట్లో తల్లిదండ్రులకు తెలియడంతో మనస్థాపానకు గురై విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం, సాయి దుర్గ తండ్రి సైకిల్ షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు విద్యార్థిని ఆత్మహత్యకు గల వివరాలు తెలియాల్సి ఉంది

- నిఘా పెట్టారని కక్షతోనే ఈ దారుణం..!!
- సీఐ అంతు చూస్తామని టార్గెట్.. ఫిర్యాదుల పేరుతో కుట్రలు..?
- పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినా మారని వంకర బుద్ధి.. సొంత పార్టీ నేతలే విస్మయం..!
- ఎమ్మెల్యే పేరుతో వసూళ్ల దందా.. గ్యాంగ్ లో ఓ మహిళా, ఓ వ్యక్తి బరితెగింపు..!
- ఇంటి దగ్గర బెల్ట్ షాపులు.. అర్ధరాత్రి వరకు మద్యం, గొడవలకు ప్రేరేపణ..!
- భూ పత్రాలు పెట్టుకొని బెదిరింపులు.. అధిక వడ్డీలతో కొందరు రైతుల ఆవేదన..!




2 లో..

## సీఐను బదిలీ చేయాలని ఎమ్.కే గ్యాంగ్-2 ప్లాన్....!

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

చేపడుతున్న పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ, అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని శైలజ రామయ్యర్ సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద పారిశుధ్యం, తాగునీరు, వైద్య శిబిరాలు, గజ ఈతగాళ్ల ఏర్పాటు, విద్యుత్, రహదారులు, బందోబస్తు తదితర అవసరమైన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పుష్కరాల ఏర్పాట్లను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అంకిత్ భద్రాచలంలో చేపడుతున్న పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులు, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం పునరుద్ధరణ, అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పారిశుధ్యం, తాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రత తదితర ఏర్పాట్లపై చేపడుతున్న చర్యలను వివరించారు. పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పుష్కర ఘాట్ల అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భద్రాద్రి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ సునీత, ఇరిగేషన్ ఈ.ఈ సయ్యద్ అహ్మద్ జానీ, పంచాయతీరాజ్ ఈ.ఈ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ప్రభాకర్ పై దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా నాయకుడు మానుపూరి ప్రభాకర్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో ప్రభాకర్‌కు అత్యంత సన్నిహితుడైన కేటీపీఎస్ ఉద్యోగి పాల నాగేశ్వరరావే ప్రధాన సూత్రధారి అని గుర్తించామన్నారు, గత నెలలో పాల్వంచలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద ప్రభాకర్‌పై ముగ్గురు వ్యక్తులు మారణాయుధాలు, సోడా సీసాలతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని ,తీవ్ర గాయాలతో ప్రభాకర్ ప్రాణాపాయం నుంచి బయటపడగా, వెంటనే పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు, ప్రభాకరపై జరిగిన దాడి వెనుక పెద్ద కుట్ర ఉందని పేర్కొంటూ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టామన్నారు, ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన తాము సాంకేతిక ఆధారాలు, ఇతర సాక్ష్యాలను సేకరించి దర్యాప్తును వేగవంతం చేశామన్నారు, విచారణలో గోవా క్యాసినోలలో పెట్టుబడుల పేరుతో పాల నాగేశ్వరరావు, ప్రభాకర్ వద్ద నుంచి రూ.30 లక్షలు తీసుకున్నట్లు గుర్తించారు. అనంతరం డబ్బు తిరిగి ఇవ్వాలని ప్రభాకర్ ఒత్తిడి చేయడంతో, బాకీ నుంచి తప్పించుకునేందుకు అతడిని హత్య చేయాలని నాగేశ్వరరావు కుట్ర పన్నినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో కొత్తగూడెంకు చెందిన దాసరి రాజుతో కలిసి రూ.5 లక్షలకు సుపారీ ఒప్పందం కుదుర్చుకొని హత్యాయత్నానికి పాల్పడినట్లు విచారణలో తేలింద అన్నారు ,ఘటన అనంతరం నాగేశ్వరరావు పరారీలోకి వెళ్లడం కూడా పోలీసుల అనుమానాలకు దారి తీసినట్లు అయింది, ఇదిలా ఉండగా, గోవా క్యాసినోలలో అధిక లాభాలు వస్తాయని నమ్మించి నాగేశ్వరరావు పలువురి నుంచి సుమారు రూ.2 కోట్ల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిసిందన్నారు, ఈ ఆర్థిక లావాదేవీలు, మోసాలపై కూడా పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు పాల నాగేశ్వరరావుతో పాటు సుపారీ గ్యాంగ్ సభ్యులు దాసరి రాజు, వినయ్, గని, శివలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు, ఈ విలేకరుల సమావేశంలో పట్టణ ఎస్ఐ నాగరాజు, సాయి కిషోర్ ,హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణులు ఉన్నారు

- నిఘా పెట్టారని కక్షతోనే ఈ దారుణం..!!
- సీఐ అంతు చూస్తామని టార్గెట్.. ఫిర్యాదుల పేరుతో కుట్రలు..?
- పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినా మారని వంకర బుద్ధి.. సొంత పార్టీ నేతలే విస్మయం..!
- ఎమ్మెల్యే పేరుతో వసూళ్ల దందా.. గ్యాంగ్ లో ఓ మహిళా, ఓ వ్యక్తి బరితెగింపు..!
- ఇంటి దగ్గర బెల్ట్ షాపులు.. అర్ధరాత్రి వరకు మద్యం, గొడవలకు ప్రేరేపణ..!
- భూ పత్రాలు పెట్టుకొని బెదిరింపులు.. అధిక వడ్డీలతో కొందరు రైతుల ఆవేదన..!




## సీఐను బదిలీ చేయాలని

# ఎమ్.కే గ్యాంగ్-2 ప్లాన్....!

**పంచాయతీల పేరుతో అరాచకాలకు అడ్డాగా మారిన ఎమ్.కే గ్యాంగ్-2 ఆగడాలు రోజురోజుకూ శృతిమించుతున్నాయి. వసూళ్లు, పంచాయతీలు, భూ బెదిరింపులు, బెల్ట్ షాపులతో పట్టణంలో భయానక వాతావరణం సృష్టిస్తున్న ఈ గ్యాంగ్, ఇప్పుడు ఏకంగా ప్రజల పక్షాన నిలబడుతున్న మణుగూరు సీఐనే టార్గెట్ చేసిందనే వార్త సంచలనం రేపుతోంది. తమపై నిఘా పెట్టారనే కక్షతో సీఐని ఇక్కడి నుంచి లేపేయాలని కుట్రలు పన్నుతూ, పలువురికి ఫిర్యాదుల పేరుతో దొంగనాటకం ఆడుతున్నారనే ఆరోపణలు ఇప్పుడు పట్టణంలో హాట్ టాపిక్ గా మారాయి.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి /మణుగూరు. అక్టోబర్ 3, ప్రజాజ్యోతి...**
పంచాయతీలు, భూ బెదిరింపులు, వడ్డీల దందా, బెల్ట్ షాప్ దందాల పేరుతో చెలరేగుతున్న మణుగూరు ఎమ్.కే గ్యాంగ్-2 ఇప్పుడు ఏకంగా మణుగూరు సీఐనే టార్గెట్ చేసిందనే చర్చ పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది.

తమపై సీఐ నిఘా పెట్టారని తెలుసుకొని, కక్షతో ఆయన్ను ఇక్కడి నుంచి లేపాలని ప్లాన్ చేస్తున్నారని విషయం బయటపొక్కింది. ఇందుకోసం పలువురి దగ్గర సీఐ మీద తప్పుడు ఫిర్యాదులు చేయిస్తూ కుట్ర పన్నుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిత్యం ప్రజల పక్షాన పనిచేస్తున్న సీఐపై ఇలా నిందలు వేయడం దారుణమని పలువురు వాపోతున్నారు. ఈ గ్యాంగ్ లోని కీలక వ్యక్తిపై ఎన్నో కేసులు ఉండి, పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినా ఇంకా వంకర బుద్ధి మారలేదని, అతని తీరుతో సొంత పార్టీ నాయకులే కాక, కుల సంఘ నేతలే విసిగిపోయారని తెలుస్తోంది. గ్యాంగ్ లో ఉన్న ఓ మహిళా, ఓ వ్యక్తి ఎమ్మెల్యే పేరు చెప్పుకొని వసూళ్ల దందా చేస్తున్నారని, ఎమ్మెల్యే చెప్పారంటూ బెదిరిస్తూ డబ్బులు గుంజుతున్నారని భూ బెదిరింపులు ద్వారా విమర్శలు వినిపిస్తున్నాయి. వీరి ఇళ్ల దగ్గరే అక్రమ బెల్ట్ షాపులు పెట్టి అర్ధరాత్రి వరకు మద్యం పోస్తూ

గొడవలకు కారణ మావ్వటం గ మ

నార్థం. భూ ప ంచాయ తీల్లో దూరి భూ పత్రాలు పెట్టుకొని అధిక వడ్డీలు వసూలు చేస్తూ రైతులను బెదిరిస్తున్నారని తెలుస్తోంది.

**అంగట్లో ఎమ్మెల్యే పరువు తీస్తున్న గ్యాంగ్..**
ఈ ఎమ్.కే గ్యాంగ్-2 చేస్తున్న దందాల వల్ల స్థానిక ఎమ్మెల్యే పరువు తీవ్రంగా దెబ్బతింటోందని పార్టీ వర్గాల్లోనే చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ కండువా కప్పుకొని, ఎమ్మెల్యే తమ వారేనని చెప్పుకుంటూ, పార్టీ పేరుతో

వసూళ్ల దందా చేస్తున్నా

రని తెలుస్తోంది. ఈ గ్యాంగ్ లో ఉన్న ఓ మహిళా, ఓ వ్యక్తి అయితే బరితెగించి మరి వ్యవహరిస్తున్నారని, ఎమ్మెల్యే పేరు చెబితే అంతా భయపడతారనే ధీమాతో ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో అధికార పార్టీకి చెడ్డపేరు వస్తోందని, ఎమ్మెల్యే వెంటనే వీరిపై దృష్టి పెట్టి కట్టడి చేయాలని కాంగ్రెస్ శ్రేణులే కోరుతున్నారు.

**అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకంతో గొడవలు, కొట్లాటలకు ప్రేరేపణలు...**
ఈ గ్యాంగ్ తమ ఇళ్ల దగ్గరే అక్రమంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి, కొందరు వ్యక్తులకు అర్ధరాత్రి 1 గంట వరకు మద్యం పోసి గొడవలు, కొట్లాటలకు ప్రేరేపిస్తున్నారని స్థానికులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో మద్యం తాగిన వారితో ఆ ప్రాంతంలో అశాంతి నెలకొంటోందని, మహిళలు, చిన్నపిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారని స్థానికవాసులు వాపోతున్నారు. అంతేకాదు, ఈ మధ్య ఓ భూ పంచాయతీలో అక్రమంగా తలదూర్చి, డబ్బులు ఇవ్వకపోతే మీ భూమి సంగతి, మీ కుటుంబ సంగతి చూస్తామని బాధితులను బెదిరించారనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చి సంచలనం రేపుతోంది.

అమాయక రైతుల భూమి పత్రాలను తమ దగ్గరే అక్రమంగా పెట్టుకొని, అధిక వడ్డీలు వసూలు చేస్తూ, వడ్డీ కట్టలేదని వేధింపులకు గురిచేస్తున్నారని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దందాలన్ని మణుగూరు సీఐకి తెలవడంతో పంచాయతీల ఎమ్.కే గ్యాంగ్ 2 సీఐను బదిలీ చేయాలని కంకణం కట్టుకున్నారు. సీఐని మణుగూరు నుంచి బదిలీ చేస్తేనే ఈ గ్యాంగ్ కు ఆటలు సాగుతాయని భవిస్తున్నారు.

# కరకట్ట రక్షణకు చర్యలు చేపట్టాలి

- ఇరప. రాజు డిమాండ్

**చర్ల, అక్టోబర్ 03:(ప్రజా జ్యోతి):** గోదావరి వరదలు, సీతారామ ప్రాజెక్ట్ బ్యాకవ◌ాటర్ ముంపు ప్రభావం నుంచి చర్ల మండల ప్రజలను రక్షించేందుకు నిర్మించిన గోదావరి కరకట్టను ఇసుక తవ్వకాలు, భారీ వాహనాల రాకపోకలు, కాంట్రాక్టర్ల కార్యకలాపాల వల్ల బలహీనపడకుండా తెలంగాణ ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ తక్షణ చర్యలు చేపట్టాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప. రాజు డిమాండ్ చేశారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ కరకట్ట నిర్మాణం ప్రధాన ఉద్దేశం గోదావరి వరదలు, సీతారామ ప్రాజెక్ట్ బ్యాకవ◌ాటర్ ప్రభావంతో చర్ల మండలంలోని గ్రామాలు, ప్రజలు, వ్యవసాయ భూములకు ముంపు ముప్పు ఏర్పడకుండా రక్షణ కల్పించడమేనన్నారు. అయితే కరకట్ట పరిసర ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు, భారీ వాహనాల రాకపోకలు, ఇతర కార్యకలాపాల వల్ల కరకట్టకు నష్టం వాటిల్లకుండా అధికారులు కఠిన పర్యవేక్షణ చేపట్టాలని కోరారు.కరకట్ట బలహీనపడితే భవిష్యత్‌లో వరదలు, బ్యాక్‌వాటర్



ముంపు సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులు, పంట పొలాలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. కాంట్రాక్టర్ల ఆర్థిక ప్రయోజనాల కంటే ప్రజల భద్రత, గ్రామాల రక్షణ, వ్యవసాయ భూములు, ప్రభుత్వ ప్రజా ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.కరకట్ట బలహీనపడే విధంగా భారీ వాహనాల రాకపోకలు జరుగుతున్నాయా అనే అంశంపై ఇరిగేషన్ శాఖ సాంకేతిక పరిశీలన నిర్వహించాలని, సీతారామ ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని కరకట్ట పటిష్టతపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కరకట్ట పరిధిలో జరుగుతున్న ఇసుక తవ్వకాలు, రవాణా కార్యకలాపాలపై సమగ్ర విచారణ జరిపి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.కరకట్ట రక్షణకు ఇరిగేషన్, రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖల సమన్వయంతో ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, భవిష్యత్‌లో చర్ల మండల ప్రజలకు ముంపు, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని ఇరప. రాజు డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలు, గ్రామాల భద్రత కంటే ఏ కాంట్రాక్టు కార్యకలాపాలు ముఖ్యమైనవి కావని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. కరకట్ట రక్షణ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రయోజనాల కోసం ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాటి భూపతిదొర, సోడి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో ఈనెల 11 నుండి 20 వరకు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- ఉత్సవాల వాల్ పోస్టర్లను- కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనం నేని
- ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని కోరిన ఆలయ ఈవో సిబ్బంది





**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)** పాల్వంచ మండల పరిధిలోని కెపి జగన్నాధపురం గ్రామంలో కొలువుతీరిన పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈనెల 11 నుండి 25 తేదీ వరకు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి ముద్రించిన వాల్ పోస్టర్లను శనివారం ఆలయ ఈవో ఏ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా ఆవిష్కరింపజెసి న అనంతరం ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు, అదేవిధంగా 10 రోజులు పాటు నిర్వహించే నవరాత్రి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో ఆలయం వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆలయ ఈఓ, సిబ్బంది జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కలిసి కోరారు, అనంతరం ఎస్ పి కి ఆహ్వాన పత్రికను అందించి ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజులను ఆలయ ఈవో ఆధ్వర్యంలో అర్చకులు శాలువాలతోv సన్మానించిన అనంతరం ఆశీర్వచనం అందించి శేష వస్త్ర ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు ఆర్ పద్మనాభ శర్మ, అర్చకులు పి దుర్గా ప్రసాద్ శర్మ, సిబ్బంది ఏం నరసిం

## డ్రా తీసిన డబుల్ ఇండ్ల వద్దనే సిపిఎం ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదల నివాసం

- అర్హులైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించే వరకు పోరాటం తగ్గేదే లేదు
- ఇండ్లు ఉన్నవారికి ఇండ్లు ఇస్తారా?
- ఇదెక్కడి న్యాయం! ఇదేం పాలన!
- రెండుసార్లు డ్రా తీయడంపై కోర్టును ఆశ్రయించి స్టే తెస్తామంటున్న పలు పార్టీల నాయకులు
- డ్రాలో వచ్చిన వారిపై రీ ఎంక్వయిరీ చేపట్టిన అధికారులు
- కొంతమంది లబ్ధిదారులను తొలగించినట్లు సమాచారం
- పేదలకు న్యాయం జరిగే వరకు తగ్గేదే లేదంటున్న
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ



**కొత్తగూడెం కలెక్టరేట్ ,అక్టోబర్ 2,(ప్రజా జ్యోతి)** గత పది రోజుల క్రితం పాల్వంచ పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల కోసం అధికారులు డ్రా తీసి కొంతమంది లబ్ధిదారులను ఎంపిక చేసిన విషయంపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్లు దక్కలేదని డిమాండ్ చేస్తూ గత వారం రోజుల నుండి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్దనే అర్హులైన నిరుపేదలతో నివాసం ఉంటున్నారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డబల్ బెడ్ రూమ్ ప్రాంతాన్ని సందర్శించి అర్హులైన నిరుపేదలను ఉద్దేశించి మాట్లాడారు, గత రెండు వారాలుగా నవ భారత్ గాంధీ నగర్ ఏరియాలో నివాసాలు ఉంటున్న పేదలందరికీ న్యాయం జరిగే వరకూ సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్, విషయంలో నిరుపేదలతో చెలగాటం ఆడుతున్నారని,పది సంవత్సరాలుగా ఈ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఇండ్లు పూర్తి చేసి ఇవ్వకపోగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అప్పుడు, ఇప్పుడు ప్రభుత్వ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని అన్నారు అధికారుల తప్పిదాలకు పేదలు నష్టపోవాలా అని అన్నారు, దప,దపాలుగా అధికారులకు అర్హులైన పేదల పేర్లతో కూడిన లీస్టులను అందజేసినప్పటికీ రాజకీయ ఒత్తిళ్లకు లొంగి నిర్మాణాలు పూర్తి చేయకుండానే లక్కీ డ్రాలతో ఇండ్లు కేటాయించడం వలన నిజమైన లబ్ధిదారులకు నష్టం జరిగిందని, నష్టపోయిన ప్రజలు సిపిఎం పార్టీని ఆశ్రయించి ఇక్కడికి వచ్చారని రెండు వారాలుగా నుండి 150 మంది పేదలు నివాసాలు ఉంటున్నారని అన్నారు, ఇక్కడి నుండే వీళ్ళందరినీ ఎంక్వయిరీ చేసి అర్హులను గుర్తించాలని, గుర్తించిన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అసలు రెండుసార్లు డ్రా తీయడం ఏమిటని ప్రశ్నించారు, ఇదేం పాలన !ఇది ఎక్కడ న్యాయం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు ,పేదలకు న్యాయం జరిగే వరకూ ఇక్కడి నుండి కదిలే సమస్య లేదని పేదలకు అండగా సిపిఎం పార్టీ పోరాడుతుందని మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు , అదేవిధంగా అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించకపోవడంపై పట్టణానికి చెందిన పలువురు నాయకులు కోర్టును ఆశ్రయించి స్టే తీసుకొచ్చేందుకు కోసం ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం, సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు కె సత్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్ పట్టణ కార్యదర్శి పి తులసీరామ్ కార్యదర్శి వర్గ సభ్యులు సత్యవాణి ఎస్కే నిరంజన్ కమిటీ సభ్యులు సులోచన వింజరాములు బీ,కాంతి శాఖ కార్యదర్శి యాకోబు, సత్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నం తేవాలని వేధింపులు

- భర్త, అత్తమామలపై పాల్వంచ రూరల్ పిఎస్ లో కేసు నమోదు

**కొత్తగూడెం కలెక్టరేట్ ,అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)** అదనపు కట్నం తెవాలని శారీరకంగా, మానసికంగా వేధిస్తూ, దాడికి పాల్పడిన భర్త , అత్తమామ మరిది పై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని లక్ష్మీదేవిపల్లికి చెందిన ఎల్లపు అనూష శనివారం పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి, పాల్వంచ మండలంలక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన ఎల్లపు అనూష, అదే గ్రామానికి చెందిన సంపత్‌తో 2025 జనవరిలో వివాహమైంది. వివాహ సమయంలో బాధితురాలి తల్లిదండ్రులు రూ. 2 లక్షల కట్నం అందజేశారు, వివాహమైన మూడు నెలలకే ఆమె గర్భవతి కాగా, భర్త ఆమెపై అక్రమ సంబంధం మోపుతూ, అదనపు కట్నం తీసుకురావాలని శారీరకంగా, మానసికంగా తీవ్రంగా వేధించడం మొదలుపెట్టాడు. గర్భవతి అని కూడా చూడకుండా ఆమెను ఇంటి నుండి బయటకు పంపారు, ఆ తర్వాత పుట్టింటికి వెళ్లిన అనూష అక్కడ ఓ ఆడపిల్లకు జన్మనిచ్చింది. కాగా, ఈనెల 21 న ఉదయం 9:గంటల సమయంలో భర్త సంపత్, అత్త పద్మ, మామ రమేష్, మరిది గణేష్‌లు కలిసి అనూష ఉన్న ఆమె అమ్మ ఇంటికి వచ్చి ఆమెపై, ఆమె తల్లిపై దాడి చేశారు. అడ్డుగా వచ్చిన బాబాయి ఎల్లయ్యపై కూడా దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొంది, ఏ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఒంటరి మహిళలకు ఇళ్లు మంజూరు చేయాలి

- తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**చర్ల, అక్టోబర్ 03(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో కుటుంబ సభ్యులు, అత్తమామల ఆదరణ లేక నివాస వసతి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒంటరి నిరుపేద మహిళలకు ప్రభుత్వం ఇంటి స్థలం లేదా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని మహిళా రక్షణ సంఘం, లోక్ రక్షక్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం చర్ల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా లోక్ రక్షక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి కే. ప్రమోద్, మహిళా రక్షణ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షురాలు చిట్టిమల్ల సుజాత మాట్లాడుతూ కుటుంబ సభ్యుల ఆదరణ లేక, సమాజంలో తోడూ నీడా లేక రోడ్డున పడిన అనేక మంది ఒంటరి మహిళలు కనీస నివాస వసతి లేక తీవ్ర ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస నీడ లేక నిత్యం ఇబ్బందులు పడుతున్న బాధిత మహిళల పట్ల ప్రభుత్వం మానవత్వంతో స్పందించి తక్షణమే సహాయం అందించాలని కోరారు.మండలంలో అర్హత కలిగిన ప్రతి ఒంటరి నిరుపేద మహిళకు ఇంటి స్థలం లేదా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయించి న్యాయం చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో లోక్ రక్షక్ పార్టీ నాయకుడు కొండా చరణ్, మహిళా రక్షణ సంఘం నాయకులు కూరపాటి స్వరూప, వెంకటలక్ష్మి, సంధ్య, నాగరాణి, దేవి, రాధ, సరస్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్లాతండా గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్





**ఇల్లందు, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి )** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డీఎస్పీ యు వెంకన్న బాబు ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున ఇల్లందు సబ్‌డివిజన్ పోలీసు సిబ్బంది, టీజీఎస్పీ సిబ్బందితో కలిసి కొమరారం గ్రామపంచాయతీ పరిధిలోని ఇంద్లాతండా గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గ్రామంలోని అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి 30 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోల ధ్రువపత్రాలు పరిశీలించి సరియైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా చర్యలపై గ్రామస్తులకు అవగాహన కలిగి ఉండాలని కోరారు. గ్రామంలో అపరిచితులు లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి వంటి అక్రమ మాదకద్రవ్యాల విక్రయాలు, నిల్వలు, గుడుంబా తయారీ లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు, విలువైన, విశ్వసనీయ సమాచారాన్ని అందించిన వారికి తగిన ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, టీజీఎస్పీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాంచజన్యమే మా కార్యాచరణకు పునాది

- ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండా
- విద్య, వైద్యం, ఉపాధికి పెద్దపీట
- క్షేత్రస్థాయి నుంచి పార్టీ బలోపేతం
- సింగరేణి, గిరిజన సమస్యలపై ఉద్యమం
- విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు క్రాంతికుమార్



**కొత్తగూడెం, అక్టోబర్ 3, ప్రజా జ్యోతి :** తెలంగాణలో సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం సాధించడమే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పనిచేస్తుందని ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సముద్రాల క్రాంతికుమార్ అన్నారు. ఇటీవల జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన జిల్లాకు వచ్చిన సందర్భంగా పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. విద్యానగర్ నుంచి ర్యాలీగా బయలుదేరిన పార్టీ నాయకులు పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్రసాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరించుకుని నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో క్రాంతికుమార్ మాట్లాడుతూ.. పార్టీ ప్రకటించిన పాంచజన్య విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామం, మండలం, పట్టణంలో పార్టీ నిర్మాణాన్ని విస్తరించి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

### పాంచజన్యమే కార్యాచరణకు పునాది

తెలంగాణ రక్షణ సేన ప్రకటించిన పాంచజన్యంలో ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం ప్రధాన అంశాలుగా ఉన్నాయని క్రాంతికుమార్ తెలిపారు. ఈ ఐదు అంశాల ఆధారంగానే పార్టీ భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని పేర్కొన్నారు. పాంచజన్య ఆశయాలను ప్రజలకు వివరించేందుకు, పార్టీతో కలిసి పనిచేసే యువతకు విస్తృతంగా అవకాశం కల్పిస్తామని అన్నారు.

### యువత, మహిళలు, రైతులు, కార్మికులకు ప్రాధాన్యం

జిల్లాలో పార్టీ విస్తరణలో యువత, మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థులను భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండేలా పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేస్తామని చెప్పారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైన సందర్భాల్లో ఉద్యమాలు చేపడతామని అన్నారు.

### సింగరేణి, గిరిజన ప్రాంతాల సమస్యలపై పోరాటం

జిల్లాలో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత, యువతకు ఉపాధి అవకాశాలు, రైతుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామని క్రాంతికుమార్ తెలిపారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను కూడా పరిశీలించి ప్రజల తరఫున పోరాటం చేస్తామని చెప్పారు. జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి.వీరన్న, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి చైతన్య, కార్మిక విభాగం జిల్లా నాయకుడు వాంకుడోత్ రవి, విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు లకావత్ సురేష్, ఇల్లందు ఇన్‌చార్జి రామకృష్ణ, అశ్వారావుపేట ఇన్‌చార్జి సోడెం వెంకట్, జిల్లా నాయకులు ముసలం రామకృష్ణ, ఖలీల్, పృథ్వీరాజ్, పవన్ నాయక్, ఆది, రాంబాబు, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

- దమ్మపేట బార్ అసోసియేషన్‌కు బార్ కౌన్సిల్ చైర్మన్ సామల రామిరెడ్డి హామీ



**దమ్మపేట,అక్టోబరు.03(ప్రజాజ్యోతి):** దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శనివారం గౌరవ బార్ కౌన్సిల్ చైర్మన్ సామల రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. దమ్మపేట బార్ అసోసియేషన్‌కు సంబంధించిన పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా న్యాయవాదులకు హెల్త్ కార్డులు, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, ఇళ్ల స్థలాల కేటాయింపు వంటి అంశాలతో పాటు భవిష్యత్తులో దమ్మపేటలో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాల్సిన అవసరంపై చర్చించారు.న్యాయవాదులు ప్రస్తావించిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని బార్ కౌన్సిల్ చైర్మన్ సామల రామిరెడ్డి హామీ ఇచ్చినట్లు న్యాయవాదులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ లక్కినేని నరేంద్రబాబు, కాలం సంధ్యారాణి, తిరుణాతి సంజయ్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## విష జ్వరంతో చిన్నారి మృతి

**ఇల్లందు, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి)** ఇల్లందు పట్టణంలోని 17వ వార్డుకు చెందిన ఓ చిన్నారి జ్వరంతో మృతి చెందినట్లు సమాచారం. గత పది రోజులుగా చిన్నారి జ్వరంతో బాధపడుతుండగా వారి కుటుంబ సభ్యులు ఆమ్ బజార్‌లోని ఓ చోట చికిత్స చేయించినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో ఈనెల 1వ తేదీన చిన్నారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు రిఫర్ చేశారు. చిన్నారికి ప్లేటెట్లు తగ్గిపోవడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స నిర్వహించినప్పటికీ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు రిఫర్ చేశారు. హైదరాబాద్ కు తరలించే క్రమంలో చిన్నారి మృతి చెందినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే చిన్నారి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఏఎన్ఎం మృతికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో సోమవారం డిఎం అండ్ హెచ్ ఓ ఇల్లందు రానున్నారని, పాప మృతికి సంబంధించిన వివరాలను తెలుసుకొనున్నట్లు తెలుస్తుంది.

## ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే అండ

- సకాలంలో స్పందించి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే జారె





**దమ్మపేట,అక్టోబరు.03(ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో గాయపడిన పోలీస్ కానిస్టేబుల్‌ను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తన వాహనంలో ఆసుపత్రికి తరలించారు. సత్తుపల్లి నుంచి గండుగులపల్లికి వెళ్తున్న ఎమ్మెల్యేకు సరోజినాపురం వద్ద గండుగులపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ పిట్టల రాజు ద్విచక్రవాహన ప్రమాదానికి గురై గాయపడినట్లు తెలిసింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన వాహనంలో సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అందించే వరకు అక్కడే ఉండి పరిస్థితిని తెలుసుకున్నారు.అనంతరం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బొగ్గం రాజులగుంపు గ్రామానికి చెందిన జారె బాబురావును ఎమ్మెల్యే పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు.

## గండుగులపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- వి.బి.జి. రామ్‌జీ ప్రత్యేక గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె





**దమ్మపేట,అక్టోబరు.03(ప్రజాజ్యోతి):** మండలంలోని గండుగులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వి.బి.జి. రామ్‌జీ ప్రత్యేక గ్రామసభ, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాల్లో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. గ్రామానికి సంబంధించిన పలు అంశాలపై అధికారులు, ప్రజలతో చర్చించారు. అర్హులైన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అనంతరం గండుగులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటశాల, డైనింగ్ హాల్ పనులు పూర్తికావడంతో వాటిని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలాజీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం

- తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించిన తహసీల్దార్ స్వర్ణ



**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి):** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల పుణ్యక్షేత్రమైన శ్రీదేవి భూదేవి సమేత బాలాజీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, కల్యాణ మహోత్సవం నిర్వహించారు. శనివారం వెంకటేశ్వర స్వామివారికి విశేషమైన రోజుగా భావించడంతో ఉదయం నుంచే భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పీవీ రమణ ఆదేశాల మేరకు పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కల్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి మండల తహసీల్దార్ స్వర్ణ తన తల్లిదండ్రులు కీర్తిశేషులు బండారి నాగేశ్వరరావు, పద్మావతి దంపతుల జ్ఞాపకార్థం భక్తుల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదానంలో పాల్గొని భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, కల్యాణ మహోత్సవం, భక్తుల రాకతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



# 12 మంది విద్యార్థులపై హెచ్‌ఎం దాడి

- గాంధీ జయంతి రోజు అల్లరికి గూండాగిరి శిక్ష
- విద్యార్థుల ఒళ్లంతా వాతలు
- రామానుజవరం జెడ్పీ స్కూల్ లో ఘటన
- 20 మంది చిన్నారులకు చిత్రహింసలు
- ఒక్క పోల్ విరిగితే 12 మందికి శిక్షనా
- యశోద టీచర్ విద్యార్థులపై దాష్టీకం
- మణుగూరులో మండిపడుతున్న తల్లిదండ్రులు
- గాంధీ జయంతి రోజు అల్లరికి గాంధీగిరి కాదు.. గూండాగిరి శిక్ష

**చదువు చెప్పాల్సిన టీచరే కసాయిగా మారింది. పిల్లలు అల్లరి చేశారన్న కోపంతో కనికరం లేకుండా పైప్ తో చితకబాదింది. దీంతో 12 మంది విద్యార్థుల ఒంటిపై బలమైన వాతలు తేలాయి. ఈ దారుణం మణుగూరు మండలం రామానుజవరం జెడ్పీ హైస్కూల్ లో చోటు చేసుకుంది. గాంధీ జయంతి రోజు పక్క స్కూల్ లో ఐరన్ పోల్ విరగొట్టారని ప్రైమరీ టీచర్ ఫిర్యాదు చేయడమే కారణం.**

**దీన్ని మనసులో పెట్టుకున్న ప్రధానోపాధ్యాయురాలు యశోద పిల్లలపై ప్రతాపం చూపింది. దెబ్బలకు తట్టుకోలేక విద్యార్థులు ఏడుస్తున్నా వినలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇంటికి వెళ్లాక పిల్లల ఒంటిపై వాతలు చూసి తల్లిదండ్రులు షాక్ అయ్యారు.**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు. అక్టోబర్ 3, ప్రజాజ్యోతి**

గురువు అంటే భయం కాదు.. భరోసా కావాలి. కానీ మణుగూరు మండలం రామానుజవరం జెడ్పీ హైస్కూల్ లో ఆ భరోసానే భయంగా మారింది. చదువు చెప్పాల్సిన ప్రధానోపాధ్యాయురాలు యశోద చేతిలో పుస్తకానికి బదులు పైప్ కనిపించింది. గాంధీ జయంతి రోజు పిల్లలు చేసిన చిన్న తప్పు నుసాకుగా తీసుకుని 12 మంది చిన్నారులపై ఆమె విరుచుకుపడ్డారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. తరగతి గదిలోకి పిలిచి మరీ ఒక్కొక్కరిని చితకబాదినట్లు విద్యార్థులు కన్నీళ్లతో చెబుతున్నారు. చేతులు, కాళ్లు, వీపుపై వాతలు తేలి పిల్లలు నొప్పితో విలవిలలాడారు. దెబ్బల బాధతో ఇంటికి వెళ్లిన పిల్లలను చూసిన తల్లిదండ్రులు షాక్ తిన్నారు. ఇది శిక్షణ కాదు.. వేధింపులే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులను దండించే హక్కు ఎవరిచ్చారని నిలదీస్తున్నారు. తప్పు చేస్తే కౌన్సిలింగ్ ఇవ్వాలి కానీ ఇలా కొట్టడం దారుణమని మండిపడుతున్నారు. గాయాలతో ఉన్న పిల్లల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడం గమనార్హం.

### తలుపులు మూసి వీర బాదుడు

తరగతి గది తలుపులు మూసి మరీ పైపుతో దాడి చేశారని, బయటకు వచ్చేటప్పటికి ఒంటిపై చారలు, వాతలతో పిల్లలు బిక్కచచ్చిపోయారని తోటి విద్యార్థులు చెబుతున్నారు. ఇంట్లో తల్లిదండ్రులు బట్టలు మార్చే సమయంలో గాయాలు చూసి నివ్వెరపోయారు. పిల్లలను కొట్టే తీరు చూస్తే అది దండనలా కాదు.. పగబట్టి కొట్టినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల అంటే పేద పిల్లలు చదువుకునే చోటు.. అలాంటి చోట భయాన్ని సృష్టిస్తే పిల్లలు బడికి ఎలా వస్తారని ప్రశ్నిస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పిల్లలను కొట్టడం నేరమని, అలాంటిది హెచ్‌ఎం స్థాయి వ్యక్తే చట్టాన్ని ఉల్లంఘించడం సిగ్గుచేటని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. వెంటనే డీఈఓ స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మహాధర్నాను విజయవంతం చేయాలి

- కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు ఆదివాసీ సంఘాల పిలుపు



**దమ్మపేట, అక్టోబరు 03 (ప్రజా జ్యోతి):** ఆదివాసీల హక్కుల పరిరక్షణ, జీవోల సాధన, ఐదో షెడ్యూల్ భూభాగాన్ని కాపాడుకోవడం, ఆదివాసీ జాతి అస్తిత్వ పరిరక్షణ కోసం కొత్తగూడెం కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆదివాసీలు గ్రామాల నుంచి స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరింది. మహాధర్నాకు మద్దతు కూడగట్టేందుకు వారం రోజులుగా గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. గ్రామ పెద్దలు, సర్పంచులు, ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీ రాజకీయ ప్రతినిధులను కలిసి కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు కొర్సా వెంకటేష్ దొర, తెల్లం రామారావు దొర, కుంజా చిన్నబాబు, పాశం ప్రసాద్, కొర్సా వీదరాజు, తాటి చందర్‌రావు పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలను అరికట్టాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్




**దమ్మపేట, అక్టోబరు. 03(ప్రజాజ్యోతి):** మండలంలోని వివిధ గ్రామాల్లో వరుసగా జరుగుతున్న దొంగతనాలను అరికట్టాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు. శనివారం సత్యవతి అధ్యక్షతన నిర్వహించిన సీఐటీయూ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుల పంట పొలాల్లోని వ్యవసాయ మోటార్ల కేబుళ్లు, వైర్లను రాత్రికి రాత్రే దొంగలు అపహరిస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతులు చోరీకి గురైన కేబుళ్ల స్థానంలో కొత్తవి కొనుగోలు చేసేందుకు అదనపు భారం పడుతోందన్నారు. పెరిగిన ధరల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అర్ధరాత్రి సమయంలో గ్రామాల్లోకి చొరబడుతున్న దొంగలు కోళ్లు, ద్విచక్ర వాహనాలు తదితరాలను అపహరిస్తున్నారని తెలిపారు. వరుస చోరీలతో ప్రజల్లో ఆందోళన నెలకొన్నందున పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టాలని కోరారు. చోరీలకు పాల్పడుతున్న వారిని గుర్తించి అరెస్టు చేసి ప్రజలకు భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి, రఘు, రామకృష్ణ, యశోద, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అప్పు వసూలు పేరుతో దౌర్జన్యం

**అశ్వారాపేట ప్రజా జ్యోతి అక్టోబర్ 3** దమ్మపేట గ్రామానికి చెందిన బొల్లా మోహన్ రావుపై అక్రమంగా డబ్బులు వసూలు చేసేందుకు బెదిరింపులు, దౌర్జన్యానికి పాల్పడిన మహిళతో పాటు మరొకరిపై దమ్మపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. బాధితుడు పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం, తన వ్యాపార నిమిత్తం మందలపల్లి గ్రామానికి చెందిన నార్లపాటి దమయంతి వద్ద రూ. 1 లక్ష అప్పుగా తీసుకోగా, దానికి సంబంధించిన అసలు మొత్తాన్ని చెల్లించగా కేవలం వడ్డీ మాత్రమే బకీ ఉంది. ఈ విషయమై దమయంతి కుమారులతో మాట్లాడుతుండగా, ఆగస్టు 22వ తేదీన ఎస్.కే. జానీ బీ అనే మహిళ మరో ముగ్గురు మహిళలతో కలిసి దమయంతి నాలుగో కుమారుడు నార్లపాటి విజయ్ తో వచ్చి మోహన్ రావు మోటార్ సైకిల్ ను అడ్డుకుని వాహనం తాళాలు లాక్కున్నారు. తాను మహిళా మండలి అధ్యక్షురాలినని, వ్యాపారం ఎలా చేస్తావో చూస్తానంటూ దుర్భాషలాడుతూ ఇంటికి, షాపుకు తాళాలు వేసి చంపేస్తామని బెదిరించారు. ఆ తర్వాత ఆగస్టు 23న మరియు సెప్టెంబర్ 7న కూడా జానీ బీ, విజయ్ లు వచ్చి బాధితుడిని అడ్డగించి, చెప్పులతో కొడతామని, తమను ఎవరూ ఏమీ చేయలేరంటూ రౌడీల్లా ప్రవర్తించి తీవ్రస్థాయిలో బూతులు తిడుతూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీనిపై బాధితుడు బొల్లా మోహన్ రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దమ్మపేట ఎస్ఐ దారెల్లి బాలస్వామినాథం బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్.కే. జానీ బీ (A1) మరియు నార్లపాటి విజయ్ (A2) లపై బిఎన్ ఎస్ (BNS) సెక్షన్లు 296(b), 126(2), 351(2) r/w 3(5) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

## శేషాచలం నుంచి కాశీ దాకా

- మోదీ కోసం తెలుగు తమ్ముళ్ల సంకల్ప యాత్ర...!



**భద్రాచలం, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపేందుకు టీడీపీ యువనేతలు వినూత్నంగా సంకల్ప యాత్ర చేపట్టారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు మేరకు తెలుగు యువత, తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టీఎన్ఎస్ఎఫ్) సంయుక్తంగా చేపట్టిన ఈ యాత్రలో భాగంగా శాప్ మాజీ చైర్మన్ రవినాయుడు, యువజన విభాగం నేత ప్రణయ్ గోపాల్ ఆధ్వర్యంలో 25 మంది యువకులు బైకులపై భద్రాచలం చేరుకున్నారు. భద్రాద్రి రాముడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రామయ్య తీర్థ ప్రసాదాలను వెంట తీసుకుని వారణాసి బయల్దేరారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్ల ప్రజా జీవితాన్ని పూర్తి చేసుకుని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోదీకి ఈ యాత్రను అంకితం చేస్తున్నట్లు రవినాయుడు, ప్రణయ్ గోపాల్ తెలిపారు. తిరుమల నుంచి ప్రారంభమైన ఈ యాత్రలో కృష్ణా, గోదావరి తదితర పవిత్ర నదీ తీర్థాలను సేకరించి, ఈ నెల 6న వారణాసి చేరుకోనున్నారు. అక్కడ నారా లోకేష్ సమక్షంలో దక్షిణ భారత పుణ్యక్షేత్రాల తీర్థ ప్రసాదాలను మోదీకి అందజేయనున్నట్లు వెల్లడించారు. భద్రాచలంలో బైకర్లకు టీడీపీ నాయకుడు వల్లభనేని చందు, జనసేన, బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.

## గర్భిణీలకు ఘనంగా శ్రీమంత వేడుకలు

- వెయ్యి రోజుల థీమ్‌తో పోషకాహారంపై అవగాహన

**సుజాతనగర్, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):** పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా వెయ్యి రోజుల థీమ్ ను ప్రధానంగా తీసుకొని సింగభూపాలెం సెక్టార్ అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో కొత్తాంజనాపురం గ్రామంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంత వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా గర్భిణీలకు శ్రీమంతం నిర్వహించి, పూలు, పండ్లు, పసుపు, కుంకుమలతో ఆశీర్వదించారు. కొత్తగూడెం ప్రాజెక్టు సీడీపీఓ పద్మశ్రీ మాట్లాడుతూ గర్భధారణ నుంచి శిశువు తొలి రెండేళ్ల వరకు ఉండే వెయ్యి రోజులు తల్లి, బిడ్డ ఆరోగ్యానికి అత్యంత కీలకమైనవని తెలిపారు. ఈ కాలంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమతుల్యమైన పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన తరాన్ని తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. గర్భిణీలు ఆకుకూరలు, పప్పులు, పాలు, పెరుగు, గుడ్లు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అలాగే వైద్యులు, ఆరోగ్య సిబ్బంది సూచించిన ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం తదితర పోషక సప్లిమెంట్లను క్రమం తప్పకుండా తీసుకోవాలని అవగాహన కల్పించారు. సింగవుపాలెం సెక్టార్ సూపర్వైజర్ మాణిక్యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామారావు, ఉపసర్పంచ్ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశా, గ్రామదీపిక, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. గర్భిణీలకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, శిశు సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీలకు పోషకాహారం ప్రాధాన్యత పై అవగాహన కల్పించడంతో పాటు తల్లి–బిడ్డ ఆరోగ్య పరిరక్షణపై సందేశాన్ని అందించారు.



# పాల్వంచలో నకిలీ పెన్షన్లపై సమగ్ర విచారణ జరపాలి

- అర్హత లేని వారికి దివ్యాంగ, వృద్ధాప్య పెన్షన్లు ఇస్తున్నారంటూ బీజేపీ ఫిర్యాదు



**పాల్వంచ, అక్టోబర్ 3(ప్రజా జ్యోతి):** పట్టణంలోని 27 డివిజన్లలో అర్హత లేని వ్యక్తులు దివ్యాంగుల, వృద్ధాప్య పెన్షన్లు పొందుతున్నారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ బీజేపీ నాయకులు జిల్లా కలెక్టర్ అంకిత్ కు వినతిపత్రం సమర్పించారు. పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పాల్వంచలో దివ్యాంగుల పెన్షన్ల మంజూరు, పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. అర్హత లేని కొందరికి తప్పుడు ధ్రువీకరణ పత్రాల ఆధారంగా దివ్యాంగుల పెన్షన్లు మంజూరైనట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. సదరం శిబిరాల్లో కొందరు వైద్య అధికారులు డబ్బులు తీసుకుని వైకల్యం లేని వారికి సైతం ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారన్న ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరపాలని కోరారు. అదేవిధంగా వృద్ధాప్య పెన్షన్ల అర్హతలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. కేటీపీఎస్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసి పదవీ విరమణ అనంతరం ప్రభుత్వ పెన్షన్ పొందుతున్న కొందరు వ్యక్తులు వృద్ధాప్య పెన్షన్లు కూడా పొందుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. అలాంటి వారి అర్హతలను నిబంధనల ప్రకారం పరిశీలించి, అనర్హులుగా తేలితే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం దివ్యాంగుల పెన్షన్ కింద నెలకు రూ.3,016, వృద్ధాప్య పెన్షన్ కింద రూ.2,016 అందుతున్న నేపథ్యంలో.. అర్హత లేని వ్యక్తులకు ప్రభుత్వ నిధులు అందుతున్నాయా అనే అంశాన్ని అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.

### ›› క్షేత్రస్థాయిలో పరిశీలనకు డిమాండ్..

పాల్వంచలోని మొత్తం 27 డివిజన్లలో పెన్షన్ లబ్ధిదారుల అర్హతలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని బీజేపీ నాయకులు కోరారు. అనుమానాస్పదంగా ఉన్న దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాలను ప్రత్యేక వైద్య బృందాలతో పునఃపరిశీలించాలని, అక్రమాలు జరిగినట్లు ఆధారాలతో నిర్ధారణ అయితే సంబంధిత అధికారులు, సిబ్బందిపై నిబంధనల ప్రకారం శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనర్హులకు చెల్లించిన నిధుల విషయంలోనూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని, నిజమైన దివ్యాంగులు, వృద్ధులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలోత్ ప్రశాంత్ నాయక్, కొత్తపల్లి విజయ, శాంపురి నాగేంద్రబాబు, వాంకుడోత్ హాథిరామ్, సంకినేని రుద్ర, అజ్మీరా హాథిరామ్, కోరదల రమేష్, శాంపురి పవన్, పండు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీవెనలే అందరికీ శ్రీరామరక్ష

- డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)** అమ్మల కన్న అమ్మ పెద్దమ్మ దీవెనలే అందరికీ శ్రీరామరక్ష అని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ కార్పొరేషన్ పరిధిలోని 1 వ డివిజన్ బొల్లోరిగూడెంలో జరిగిన టీం ఆదిశక్తి దుర్గామాత నవరాత్రుల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న నవరాత్రులకు పనులు ప్రారంభించేందుకు కొత్వాల భూమి పూజ నిర్వహించారు. కొత్వాల మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల మాదిరిగానే దసరా ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని అన్నారు. డిప్యూటీ మే యర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు సీరపు సుగుణ, మాలంపాటి భ విత, కాంగ్రెస్ నాయకులు జాలె జానకిరెడ్డి, మహిపతి రామలింగం, కొండం వెంకన్న గౌడ్, సాదం రామకృష్ణారావు, వై. వెంకటేశ్వరరావు, చింతా నాగరాజు, బాడిశ శంకర్ రావు, మాలంపాటి కిరణ్, ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అమ్మబడును

- అద్దెకు ఇవ్వబడును...!
- డబుల్ బెడ్ రూమ్ 4 నుండి 5 లక్షలు
- అద్దె అయితే 3000/- నుండి 4000/- వేలు
- ప్రభుత్వ ఆశయాన్ని నీరు కారుస్తున్న ప్రబుద్ధులు
- విచారణ చేస్తే బట్టబయలు కానున్న నిజాలు



**భద్రాచలం, అక్టోబర్ 3 (ప్రజా జ్యోతి):** పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కొందరి అక్రమాలకు, రాజకీయ నేతల పలుకు బడికి కేంద్రాలుగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకు ఉదాహరణ భద్రాచలంలోని డబల్ బెడ్ రూమ్ ల పై వస్తున్న ఆరోపణలు. పేదల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లు మొదట విడతగా పట్టణంలోని ఏఎంసీ కాలనీ సమీపంలో కేసీఆర్ కాలనీ వద్ద 88 మందికి మంజూరు కాగా రెండవ విడతగా కెసిఆర్ కాలనీ తో పాటు మనుబోతుల చెరువు సమీపంలో ఉమ్మడిగా 146 డబల్ బెడ్ రూములు అధికారులు లబ్ధిదారులకు అందజేశారు. ఇటీవల కాలంలో గత 3 నెలల నుండి డబల్ బెడ్ రూములు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని అదేవిధంగా అద్దెలకు ఇస్తున్నారంటూ తీవ్ర చర్చ నడుస్తుంది. డబల్ బెడ్ రూమ్ 4 లక్షల నుండి 5 లక్షల వరకు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నట్లు అదే అద్దె అయితే 3 వేల నుంచి 5 వేల వరకు ఇస్తున్నారని స్థానికులు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించినట్లయితే నేడు ఇటువంటి ఘటనలు వెలుగులోకి వచ్చేవి కావని ప్రజల అభిప్రాయపడుతున్నారు.

### ›› ఇటీవల కాలంలో రెండు డబుల్ బెడ్ రూములు అమ్మకాలు

పట్టణంలోని డబల్ బెడ్ రూములు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని తీవ్ర చర్చ జరుగుతున్న తరుణంలో ఇటీవల రెండు డబుల్ బెడ్ రూంలో అమ్మకాలు కోనుగోలుజరిగాయని పలువురు బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. అదేవిధంగా దివ్యాంగులకు కేటాయించిన కోటాలో ఒక డబుల్ బెడ్ రూమ్ సైతం అమ్మకం జరిగిందని సమాచారం. ప్రభుత్వం ప్రత్యేకంగా దివ్యాంగులకు కేటాయించిన ఇళ్లను ఎలా విక్రయిస్తారు? ఎలా కొనుగోలు చేస్తారు అని ప్రశ్నిస్తున్నా స్థానికులు. ఈ వ్యవహారాల వెనుక ఎవరి అండదండలు ఉన్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### ›› డబల్ బెడ్ రూమ్ పేర్ల మార్పిడిలో అధికార పార్టీ నేత హస్తం..! అంటూ ప్రచారం

డబల్ బెడ్ రూమ్ లు అమ్మకాలు కొనుగోలు వ్యవహారాల నడుమ ఒక అధికార పార్టీ నేత హస్తము ఉందని తీవ్ర చర్చ నడుస్తుంది. రెవిన్యూ అధికారులతో మంతనాలు, లబ్ధిదారుల పేరు మార్పిడిలో కీలకంగా వ్యవహరిస్తున్నాడని బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. రాజకీయ నాయకులు ప్రజలకు సేవ చేయాల్సిన నైపద్యంలో ఇటువంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనడం సరైనది కాదని పలువురి అభిప్రాయం. పట్టణంలోని సుమారుగా 234 డబల్ బెడ్ రూమ్ లు ఉండగా ఎన్ని అమ్మకాలు జరిగాయి అనేది పెద్ద ప్రశ్నగా మారింది. పేదల కోసం నిర్మించిన ఇళ్లు రాజకీయ పలుకుబడికి, అక్రమ లావాదేవీలకు వేదికలుగా మారకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ›› డబల్ బెడ్ రూమ్ లో అమ్మకాలు కొనుగోలు పై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశిస్తారా...!

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులు, ప్రస్తుతం నివసిస్తున్న వారి వివరాలు, అద్దెకు ఇచ్చిన ఇళ్లు, ఇతరులకు విక్రయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇళ్లపై అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. అనర్హులకు కేటాయింపులు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, అక్రమంగా వినియోగిస్తున్న ఇళ్లను తిరిగి స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్న ప్రబుద్ధులపై చర్యలు తీసుకోవాలని, అసలు లబ్ధిదారులు ఎవరు? ప్రస్తుతం ఇళ్లను అనుభవిస్తున్నది ఎవరు? అద్దెకు, అమ్మకానికి ఇళ్లు ఎలా వెళ్తున్నాయి? అన్న ప్రశ్నలకు ఉన్నత అధికారుల సమగ్ర విచారణ చేపట్టినట్లయితే నిజాలు బట్టబయలు కానున్నాయి. అయితే ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందిస్తారు లేదా అనేది వేచి చూడాలి.

# పామాయిల్ గెలల అక్రమ తరలింపు ముఠా గుట్టురట్టు

- 9 మంది అరెస్ట్.. రెండు ఆటోలు, పామాయిల్ గెలలు, నగదు స్వాధీనం
- మరో ఇద్దరు పరారీలో.. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు: పోలీసులు




**దమ్మపేట, అక్టోబరు. 03(ప్రజాజ్యోతి):** పామాయిల్ గెలలను అక్రమంగా తరలించి విక్రయిస్తున్న ముఠాపై దమ్మపేట పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ వ్యవహారంలో 9 మంది నిందితులను అరెస్ట్ చేసి, రెండు ఆటోలు, పామాయిల్ గెలలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు దమ్మపేట పోలీసులు దర్యాప్తు చేపట్టారు. లారీలు, ట్రాక్టర్ల ద్వారా వివిధ ప్రాంతాల నుంచి పామాయిల్ గెలలను అప్పారావుపేట, అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలకు తరలించే సమయంలో యజమానులకు తెలియకుండా కొంత మొత్తాన్ని మార్గమధ్యంలో దించి అక్రమంగా తరలించి విక్రయిస్తున్నట్లు విచారణలో గుర్తించారు. గత నాలుగు నెలలుగా బుగ్గపాడు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ బత్తిన రాము, ట్రాక్టర్ డ్రైవర్లు గడ్డం మహేంద్ర, కీసరి నాగరాజు, నాగబాబు తదితరులు ఈ వ్యవహారంలో పాల్గొన్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే కనితి లక్ష్మీనారాయణ అక్రమంగా సేకరించిన పామాయిల్ గెలలను కనితి శివ, వంక చందు ఆటోల ద్వారా అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీకి తరలించడంలో సహకరించినట్లు గుర్తించారు. అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న పొట్ట ముత్యాలరావుతో పాటు మరికొందరికి ఈ వ్యవహారంతో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. జక్కా బాలు, కారం వెంకటేష్, చి. పుల్లారావు తమ ఎఫ్–కోడ్‌లను ఉపయోగించి పామాయిల్ గెలల విక్రయాలకు సహకరించడంతో పాటు నగదు లావాదేవీల్లో భాగస్వామ్యం ఉన్నట్లు గుర్తించారు. నిందితులు పరస్పరం సమన్వయంతో పామాయిల్ గెలలను అక్రమంగా తరలించి విక్రయించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో 9 మందిని అరెస్ట్ చేసి, రెండు ఆటోలు, పామాయిల్ గెలలు, నగదును స్వాధీనం చేసుకున్నామని, మరో ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నామని పేర్కొన్నారు. పామాయిల్ గెలలను అక్రమంగా తరలించడం, దొంగతనం చేయడం, ఎఫ్–కోడ్‌లను దుర్వినియోగం చేయడం లేదా ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు సహకరించడం చట్టరీత్యా నేరమని పోలీసులు స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దర్యాప్తులో అశ్వారావుపేట సీఐ పి. నాగరాజు, దమ్మపేట ఎస్ఐ బాలస్వామి, దమ్మపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాల్వంచ మండలంలో ఇంటర్ విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్య

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 3, (ప్రజా జ్యోతి)** పాల్వంచ మండలంలో ఒక ఇంటర్ విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం రాత్రి జరిగింది, ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి, పా ల్వంచ మండల పరిధిలోని మొండికట్ట గ్రామానికి చెందిన సాయి దుర్గ (22) అనే విద్యార్థిని ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది, అయితే విద్యార్థిని సాయి దుర్గ ప్రేమ విషయం ఇంట్లో తల్లిదండ్రులకు తెలియడంతో మనస్థాపానకు గురై విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం, సాయి దుర్గ తండ్రి సైకిల్ షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు విద్యార్థిని ఆత్మహత్యకు గల వివరాలు తెలియాల్సి ఉంది.

# తల్లి ఆరోగ్యమే.. బిడ్డకు శ్రీరామరక్ష










- 'వెయ్యి రోజులు'పై ప్రభుత్వ ప్రత్యేక దృష్టి
- గర్భధారణ నుంచే తల్లీబిడ్డల ఆరోగ్యానికి బలమైన పునాది
- పోషణ మాసంతో జిల్లాలో గ్రామగ్రామాన అవగాహన
- ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న సంబంధిత అధికారులు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):** తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని పరిరక్షించడం, పోషకాహారంపై అవగాహన పెంచడం, ఆరోగ్యకరమైన తరాన్ని తీర్చిదిద్దడం లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామస్థాయికి చేరుతున్నాయి. ముఖ్యంగా గర్భధారణ నుంచి శిశువుకు రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉండే తొలి 'వెయ్యి రోజులు' అత్యంత కీలకమైన దశగా గుర్తించి ఈ కాలంలో తల్లి, బిడ్డకు అవసరమైన పోషణ, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను వేదికగా చేసుకుని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో పాటు వారి కుటుంబ సభ్యులకు పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, శిశు సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ, పోషణ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన వారికి చేరేలా క్షేత్రస్థాయిలో సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు.

## ›› వెయ్యి రోజులకు ఎందుకంత ప్రాధాన్యం?

గర్భధారణ ప్రారంభమైనప్పటి నుంచి శిశువుకు రెండేళ్లు వచ్చే వరకు ఉండే కాలాన్ని ప్రభుత్వం 'వెయ్యి రోజులు'గా ప్రత్యేకంగా గుర్తిస్తోంది. ఈ దశలో తల్లికి అందే పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ శిశువు ఎదుగుదలకు కీలకంగా ఉంటాయి. అందుకే గర్భిణీలకు సరైన ఆహారం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, అవసరమైన పోషక సప్లిమెంట్ల వినియోగంపై అవగాహన కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది.

## ›› అంగన్‌వాడీలే అవగాహనకు వేదికలు

ప్రభుత్వ పోషణ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేయడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. గర్భిణీలు ఆకుకూరలు, పప్పులు, పాలు, పెరుగు, గుడ్లు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాల్సిన అవసరాన్ని సిబ్బంది వివరిస్తున్నారు. వైద్యుల సూచన మేరకు ఐరన్, ఫోలిక్ యాసిడ్, కాల్షియం వంటి సప్లిమెంట్లను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ›› సంప్రదాయ వేడుకకు.. ఆరోగ్య సందేశం

పోషణ మాసంలో భాగంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో గర్భిణీలకు శ్రీమంత వేడుకలు నిర్వహిస్తూ అదే సందర్భంలో ఆరోగ్య, పోషకాహార సందేశాలను అందిస్తున్నారు. ఇటీవల కొత్త అంజనాపురం గ్రామంలో సింగభూపాలెం సెక్టార్ అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీమంత వేడుక ఇందుకు ఒక ఉదాహరణగా నిలిచింది. సంప్రదాయ కార్యక్రమాన్ని ఆరోగ్య అవగాహనతో అనుసంధానం చేయడం ద్వారా గర్భిణీలతో పాటు కుటుంబ సభ్యులకు కూడా అవసరమైన సమాచారాన్ని చేరవేస్తున్నారు.

## ›› ఆరోగ్యకరమైన తరమే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా విస్తీర్ణం, మారుమూల ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని గ్రామస్థాయిలో పోషణపై అవగాహన పెంచడం ప్రాధాన్యత సంతరించుకుంది. తల్లి ఆరోగ్యం బాగుంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతాడు.. బిడ్డ ఆరోగ్యంగా ఎదిగితేనే ఆరోగ్యకరమైన సమాజానికి బాట పడుతుంది. ఈ ఆలోచనతో ప్రభుత్వం చేపడుతున్న పోషణ మాసం కార్యక్రమాలు కేవలం ఒక నెల కార్యక్రమంగా కాకుండా తల్లీబిడ్డల ఆరోగ్యంపై నిరంతర అవగాహనకు వేదికగా నిలుస్తున్నాయి. 'వెయ్యి రోజులు'పై అవగాహన.. తల్లీబిడ్డల ఆరోగ్యంపై శ్రద్ధ.. గ్రామస్థాయిలో అంగన్‌వాడీ వ్యవస్థ ద్వారా చేరువవుతున్న పోషణ సందేశం – ఇవన్నీ కలిపి రేపటి తరానికి ఆరోగ్యకరమైన పునాది వేయాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయి.





సంబంధిత స్థలంలో ఇప్పటికే ఉన్న పట్టణ ప్రకృతి వనం..

# ప్రభుత్వ స్థలంపై!!

# కబ్జాకు సిద్ధమయ్యారు!



ఆ స్థలంలో 70 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు ఏర్పాటుచేసిన శిలా ఫలకం.

- కొత్తగూడెం బూడిగడ్డలో సర్వే నంబర్ 143లోని 15 కుంటల స్థలంపై హక్కుల వివాదం
- సంబంధిత స్థలంలో ఇప్పటికే వందల చెట్లతో పట్టణ ప్రకృతి వనం
- రూ.70 లక్షల కమ్యూనిటీ హాల్ శిలాఫలకం
- 2017లోనే డీసీసీబీకి నాటి కలెక్టర్ కేటాయింపులు
- కోర్టు పత్రాలు చూపిస్తూ కొందరు సరిహద్దుల ఏర్పాటుకు ప్రయత్నం..
- అడ్డుకున్న పరిరక్షణ కమిటీ సభ్యులు, స్థానికులు
- రద్దయిన ఇంటి నంబర్లు, పట్టాల ఆధారంగా హక్కుల వాదనపై ప్రశ్నలు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, అక్టోబర్ 3, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ స్థలాల పరిరక్షణపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని బూడిగడ్డ ప్రభుత్వ పాఠశాల పక్కన ఉన్న సర్వే నంబర్ 143లోని 15 కుంటల ప్రభుత్వ స్థలంపై కొందరు వ్యక్తులు హక్కులు కోరుతుండటం, తాజాగా అక్కడ సరిహద్దులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించడం వివాదానికి దారితీసింది. ఇప్పటికే ఈ స్థలంలో కార్పోరేషన్ ఆధ్వర్యంలో పట్టణ ప్రకృతి వనం కొనసాగుతుండగా.. ప్రజా అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.70 లక్షల నిధులతో శిలాఫలకం ఏర్పాటు చేశారు. మరోవైపు డీసీసీబీ భవన నిర్మాణానికి 2017లో నాటి జిల్లా కలెక్టర్ స్థలాన్ని కేటాయించినట్లు బ్యాంకు అధికారులు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కొందరు వ్యక్తులు తమకు హక్కులు ఉన్నాయంటూ ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది.

### ప్రభుత్వ వినియోగానికి ఆధారాలెన్నో..

పట్టణంలోని బూడిగడ్డలో గల ఈ స్థలంలో ప్రస్తుతం కార్పోరేషన్ యంత్రాంగం ఆధ్వర్యంలో పట్టణ ప్రకృతి వనం కొనసాగుతోంది. వందలాది చెట్లు పెరుగుతూ ఆ ప్రాంతానికి పచ్చదనాన్ని అందిస్తున్నాయి. అదే ప్రాంతంలోని మరో భాగంలో ప్రజా అవసరాల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.70 లక్షల నిధులు మంజూరైనట్లు, ఇందుకు సంబంధించిన శిలాఫలకం కూడా ఏర్పాటు చేశారు. అదే సమయంలో డీసీసీబీ బ్యాంకు భవన నిర్మాణం కోసం 2017లో నాటి జిల్లా కలెక్టర్ స్థలాన్ని కేటాయించినట్లు సంబంధిత పత్రాలు ఉన్నాయని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విభాగాల చర్యలు, కేటాయింపులు ఉన్నప్పుడు.. ప్రైవేటు వ్యక్తులు ఏ ప్రాతిపదికన హక్కులు కోరుతున్నారన్నది ప్రశ్నగా మారింది.

### శాశ్వత నిర్మాణం లేకుండానే హక్కుల వాదన?

స్థానికుల ప్రకారం.. సదరు స్థలంలో సంబంధిత వ్యక్తులకు గతంలో గానీ, ప్రస్తుతం గానీ శాశ్వత ఇళ్లు లేదా నిర్మాణాలు లేవు. అయితే గతంలో కొన్ని ఇంటి నంబర్లు తీసుకున్నట్లు, వాటిపై స్థానికులు ఫిర్యాదులు చేయడంతో మున్సిపల్ రికార్డుల్లో ఆ నంబర్లను రద్దు చేసినట్లు సమాచారం. ఇప్పుడు అదే పాత ఇంటి నంబర్లు, ఇతర పత్రాలను ఆధారంగా చూపుతూ కొందరు స్థలంపై హక్కులు కోరుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ వద్ద ఇంటి పట్టాలు, అధికారిక పత్రాలు ఉన్నాయని వారు చెబుతున్న నేపథ్యంలో.. శాశ్వత నిర్మాణం లేని స్థలానికి ఇంటి నంబర్లు ఎలా వచ్చాయి? అవి రద్దైన తర్వాత వాటి ఆధారంగా హక్కుల వాదన ఎలా తెరపైకి వచ్చింది? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### సరిహద్దుల ఏర్పాటు ప్రయత్నాన్ని అడ్డుకున్నారు..

ఈ వివాదానికి శనివారం మరో మలుపు తిరిగింది. కొందరు వ్యక్తులు కోర్టు పత్రాలను చూపిస్తూ సదరు స్థలంలో ముగ్గు పోసి, సరిహద్దులు ఏర్పాటు చేసి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న డివిజన్ 10, 11, 49కు చెందిన ప్రజలు, బూడిగడ్డ స్థల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు అక్కడికి చేరుకుని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు, స్థానికులు జోక్యం చేసుకుని నిర్మాణ ప్రయత్నాలను అడ్డుకున్నట్లు సమాచారం. మరోవైపు తమకు కలెక్టర్ కేటాయించిన స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ డీసీసీబీ బ్యాంకు అధికారులు పోలీస్ స్టేషన్‌తో పాటు కార్పోరేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అయితే ప్రభుత్వ వినియోగంలో ఉన్న స్థలమని స్థానికులు, ప్రభుత్వ విభాగాల కేటాయింపులు, అక్కడ కొనసాగుతున్న పట్టణ ప్రకృతి వనం వంటి అంశాలు స్పష్టం చేస్తున్నప్పటికీ.. కొందరు వ్యక్తులు హక్కుల పేరుతో స్థలంలోకి వచ్చి సరిహద్దులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించడం పట్టణవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దీంతో ప్రభుత్వ స్థలమని తెలిసినా.. పత్రాలు, హక్కుల వాదనలతో భూమిలోకి అడుగుపెట్టడం వెనుక ఉద్దేశం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. .



## ఇల్లు లేకుంటే.. ఇంటి పట్టా ఎలా?

సదరు స్థలంలో సంబంధిత వ్యక్తులకు గతంలో గానీ, ప్రస్తుతం గానీ శాశ్వత ఇళ్లు లేదా నిర్మాణాలు లేవని స్థానికులు చెబుతున్నారు. అయితే గతంలో కొన్ని ఇంటి నంబర్లు పొందినట్లు, ఫిర్యాదుల అనంతరం అప్పటి మున్సిపల్ అధికారులు వాటిని రద్దు చేసినట్లు సమాచారం. ఇప్పుడు అదే పాత ఇంటి నంబర్లు, ఇతర పత్రాలను ఆధారంగా చూపుతూ కొందరు హక్కులు కోరుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే తమ వద్ద ఇంటి పట్టాలు, అధికారిక పత్రాలు ఉన్నాయని వారు చెబుతున్న నేపథ్యంలో.. శాశ్వత నిర్మాణం లేని స్థలానికి ఇంటి నంబర్లు ఏ ప్రాతిపదికన జారీ అయ్యాయి? అవి రద్దైన తర్వాత వాటి ఆధారంగా పట్టాలు లేదా ఇతర హక్కులు ఎలా ఏర్పడ్డాయి? అన్నది తేలాల్సి ఉంది. దీంతో అసలు 15 కుంటల స్థలంపై హక్కుల వాదనకు చూపుతున్న పత్రాలు ఏ ప్రాతిపదికన జారీ అయ్యాయన్నదే ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది. ఇక ఈ వ్యవహారంలో రెవెన్యూ, కార్పోరేషన్ రికార్డులు, ఇంటి నంబర్ల జారీ–రద్దు వివరాలు, పట్టాల జారీకి సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ వినియోగంలో ఉన్న స్థలంపై ప్రైవేటు హక్కుల వాదనకు ఆధారం ఏమిటి? ఆ పత్రాలు ఎలా వచ్చాయి? వాటి ఆధారంగా స్థలంలో నిర్మాణాలకు ఎవరు అనుమతించారు? అన్న ప్రశ్నలకు అధికారిక రికార్డుల పరిశీలనతోనే సమాధానం రావాల్సి ఉంది. ప్రభుత్వ స్థలమని రికార్డుల్లో తేలితే దాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపైనే ఉంటుంది.